నిందితుడి అరెస్ట్ చూపిస్తున్న ఈస్ట్‌జోన్ డీసీపీ అంకిత్‌కుమార్

డబ్బు కోసమే మేనత్త హత్య

- **డ్రంబెల్‌తో హతమార్చిన మేనల్లుడి అరెస్ట్**
- **రూ.18లక్షల విలువైన అభరణాలు, రూ.10వేలు, బైక్, సెల్‌ఫోన్ స్వాధీనం**
- **ఈస్ట్‌జోన్ డీసీపీ అంకిత్‌కుమార్ వెల్లడి**

సుబేదారి, జూన్ 13 : మద్యానికి అలవాటు పడి డబ్బు కోసం మేనత్తను దారుణంగా హత్య చేసిన నిందితుడిని గీసుగొండ పోలీసులు అరెస్ట్ చేశాడు. ఇటీవల గీసుగొండ పోలీసు స్టేషన్ పరిధిలోని స్తంభంపల్లి గ్రామానికి చెందిన వృద్ధురాలు పోచన స్వరూప (70) హత్య కేసును పోలీసులు ఛేదించారు. శుక్రవారం హనుమకొండలోని వరంగల్ పోలీసు కమిషనరేట్‌లో ఈస్ట్‌జోన్ డీసీపీ అంకిత్‌కుమార్ వివరాలు వెల్లడించారు. వరంగల్ మట్టెవాడ రాజీవ్‌కాలనీకి చెందిన రేకులపల్లి ప్రణయ్ బైక్ కొనుగోలు కోసం అప్పులు చేశాడు. అప్పులు ఇచ్చిన వారు ఒత్తిడి చేయడంతో గీసుగొండ, మట్టెవాడ పోలీసు స్టేషన్ల పరిధిలో తాళం వేసి ఉన్న ఇళ్లల్లో చోరీలకు పాల్పడ్డాడు. స్తంభంపల్లిలో ఒంటరిగా ఉంటున్న మేనత్త మెడలోని బంగారు అభరణాలు, డబ్బుపై కన్ను పడింది. ఈ నెల 7న రెండు బీర్లు కొనుగోలు చేసి మేనత్త స్వరూప ఇంటికి వెళ్లాడు. అక్కడ మద్యం తాగాడు. అదే రోజు స్వరూప నిద్రలో ఉండగా వ్యాయామం చేసే డ్రంబెల్‌తో తలపై కొట్టి చనిపోయిన తర్వాత ఆమె మెడలో ఉన్న బంగారు, వెండి నగలు, ఇంట్లో ఉన్న డబ్బు దోచుకెళ్లాడు. మేనత్తను హత్య చేసిన సమయంలో నిందితుడు ప్రణయ్ చేతికి గాయం కాగా, మట్టెవాడలోని తన ఇంటికి వెళ్లి రక్తం మరకలు ఉన్న దుస్తులు విప్పి, ఎంజీఎం దవాఖానకు వెళ్లి చికిత్స చేయించుకున్నాడు. నిందితుడి నుంచి రూ.18లక్షల విలువైన 170 గ్రాముల బంగారు అభరణాలు, 34 గ్రాముల వెండి, రూ.10వేలు, బైక్, సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు, టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని డీసీపీ అభినందించారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTER OF CHITS / ARBITRATOR AT KARIMNAGAR
ARB. NO. 112/2023

Between:-
SOMASHEKARA CHIT FUNDS PRIVATE LIMITED., Represented by its Branch Foreman, Jammikunta Branch ...Disputant
AND
Kankanala Srinivas reddy and Others ...Opponents

Opp.No(02) Vontela Rahul Kumar, S/o. Komuraiah, Age: 52 Years, R/o. H.No. 2-6-9/1, Krupa Nilayam, Circuit House Road, nakkalagutta, District Hanamkonda, 506001

Opp.No(03) Jannu Sravan Kumar, S/o. Manikyam, Age: 46 Years, R/o. H.No. 1-2-302, Rehmath Nagar, Near St Johns High School, Kazipet District: Warangal Urban, 506003

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you. But you have failed to receive the same. The above dispute is posted on **30-06-2025** for your appearance. On that day you have to appear in person at 11:00 a.m. before the deputy registrar referred above. other-wise case will be decided ex-parte.

Sd/- **CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS KARIMNAGAR.**

డ్రగ్ డిస్కవరీ టెక్నిక్స్‌పై జాతీయ సదస్సు

హనుమకొండ చౌరస్తా, జూన్ 13 : కాకతీయ యూనివర్సిటీ జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే మూడు రోజుల జాతీయ వర్క్‌షాప్‌ను వీసీ ప్రతాప్‌రెడ్డి, డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్ హన్మంతు ప్రారంభించారు. జంతు శాస్త్ర విభాగాధిపతి షమిత అధ్యక్షత వహించగా వీసీ మాట్లాడుతూ.. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వినియోగించుకొని నూతన ఔషధాల ఆవిష్కరణకు పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. మాలిక్యులర్ డాకింగ్ ప్రాక్టికల్ మ్యానువల్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జంతుశాస్త్ర విభాగ ఆచార్యులు వెంకయ్య, మామిడాల ఇస్తారి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ దినపత్రికకు 14వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
14 వసంతాలు పూర్తి చేసుకుని
15వ వసంతంలోకి అడుగిడుతున్న నమస్తే తెలంగాణ దినపత్రికకు
14వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రేయోభిలాషులు

పూర్తయిన కొనుగోళ్లు పెండింగ్‌లో చెల్లింపులు

- **సన్నాలకూ బోనస్ చెల్లించని కాంగ్రెస్ సర్కారు**
- **దొడ్డు వడ్ల డబ్బులు రాకపాయె..**
- **ఆందోళనలో అన్నదాతలు**

హనుమకొండ, జూన్ 13 : జిల్లాలో యాసంగి (రబీ) వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ముగిసింది. మొత్తం 152 కొనుగోలు కేంద్రాలను జిల్లా అధికారులు ఏర్పాటు చేశారు. 1.50లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం పెట్టుకోగా, 1.27 టన్నులు సేకరించారు. ఇంతమట్టుకు బాగానే ఉన్నా చెల్లింపుల్లో మాత్రం జాప్యం జరుగుతున్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సన్న రకం వడ్లకూ బోనస్ పెండింగ్‌లో ఉండడంతో ఆందోళన చెందుతున్నారు. అసలే రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి సాయం ఇవ్వడం లేదని, కనీసం వడ్ల డబ్బులైనా చేతికందితే వానకాలం సాగు పెట్టుబడికి ఉపయోగపడతాయని అనుకున్న రైతన్న ఆశలు అడియాశలవుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం డబ్బులు జమ చేయాలని కోరుతున్నారు.

జిల్లాలో 152 కేంద్రాలు..

యాసంగి సీజన్‌కు సంబంధించి జిల్లాలో 152 కేంద్రాల ద్వారా 1.27 మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేశారు. గ్రేడ్ -ఎ, కామన్ ధాన్యం కలిపి 29,620 మంది రైతుల నుంచి రూ. 2,94,59,74,776 విలువైన ధాన్యం సేకరించామని సివిల్ సప్లయ్ అధికారులు తెలిపారు. వీటిలో 29,071 మందికి రూ. 2,89,10,99,472 జమ చేశారు. మిగిలినవి ఇంకా చెల్లించాల్సి ఉంది. అదే విధంగా 7,201 మంది రైతులకు చెందిన 28,660 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యానికి సంబంధించిన బోనస్ రూ. 14,33,04,400 ఇంకా పడలేదు.

ఆందోళనలో అన్నదాతలు..

ధాన్యం అమ్మకాల విషయంలో రైతులు మొదటి నుంచీ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన వెంటనే డబ్బులు ఖాతాల్లో జమయ్యేవని, ఇప్పుడు ధాన్యం విక్రయించి రోజులు గడుస్తున్నా డబ్బులు అందడం లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సారి పంట చేతికి రాకముందే అకాల వర్షాలు పడడంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ధాన్యం తడిసి చాలా మంది తీవ్రంగా నష్టపోయారు. అలాగే తరుగు పేరుతో కోతలు విధించారు. సకాలంలో తూకం వేయక, వేసిన బస్తాలను మిల్లులకు తరలించక ఇలా అనేక విధాలా రైతులు ఇబ్బంది పడ్డారు.

వివరాలు ప్రభుత్వానికి పంపించాం..
- డీసీఎస్‌వో కొమురయ్య, హనుమకొండ్ల

జిల్లాలో ధాన్యం విక్రయించిన రైతుల వివరాలు ప్రభుత్వానికి పంపించాం. మా దగ్గర ఎలాంటి జాప్యం లేదు. దశల వారీగా డబ్బులు వారి ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తుంది. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రైతులందరికీ త్వరలోనే పెండింగ్‌లో ఉన్న ధాన్యం, బోనస్ డబ్బులు జమవుతాయి.

ప్రభుత్వ బడుల్లో ప్రీ ప్రైమరీ విద్య : డీఈవో వాసంతి

జిల్లాలోని పలు పాఠశాలల్లో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం

పరకాల : ప్రీ ప్రైమరీ విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న డీఈవో వాసంతి

నమస్తే నెట్‌వర్క్, జూన్ 13 : ప్రభుత్వ బడుల్లో ప్రీ ప్రైమరీ విద్యను ప్రారంభించినట్లు డీఈవో వాసంతి పేర్కొన్నారు. పరకాలలోని ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యను ప్రారంభించి పలువురు విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో ఆర్డీవో నారాయణ, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్, ఎంఈవో రమాదేవి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ రెడ్డి, సీహెచ్ మధు పాల్గొన్నారు. ఆత్మకూరులోని గొల్లవాడ ప్రాథమిక పాఠశాలలో జరిగిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో ఎంఈవో విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. బడిలో చేరిన విద్యార్థులు డ్రాప్ అవుట్ కాకుండా చూడాలన్నారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు నిర్మలాకుమారి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి పాల్గొన్నారు. దామెర మండలంలోని ప్రాథమిక పాఠశాలల్లో 21 మంది విద్యార్థులు 1వ తరగతిలో ప్రవేశం పొందినట్లు ఎంఈవో రాజేశ్‌కుమార్ తెలిపారు. ఎల్కతుర్తి మండలంలోని దామెర ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. హెచ్ఎం ఎర్ర తిరుపతి పాల్గొన్నారు. శాయంపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమానికి జిల్లా సీఎంవో బద్దం సుదర్శన్‌రెడ్డి హాజరయ్యారు. ఎంఈవో గడ్డం భిక్షపతి, హెచ్ఎంలు మాధవి, శ్రీలత, శ్రీనివాస్, యుగేందర్, అశోక్‌రెడ్డి, ఏఏపీ చైర్మన్ లావణ్య పాల్గొన్నారు. కాజీపేట పట్టణంలోని రహ్మత్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ పిల్లల గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. సెంటర్‌లో కొత్తగా ప్రవేశాలు పొందుతున్న 114 మంది చిన్నారులకు స్వాగతం పలుకుతూ, ప్రీ స్కూల్ పూర్తి చేసుకుని ప్రైమరీ పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులకు వీడ్కోలు పలికారు. అనంతరం అంగన్‌వాడీ ఆధ్వర్యంలో బడిబాట నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవిత, అంగన్‌వాడీ టీచర్లు బాలశ్రీ, శ్రీలత, కవిత, శ్రీదేవి, ఐకేపీ సభ్యులు శ్రీదేవి, శోభ, సుజాత పాల్గొన్నారు.

పీహెచ్‌సీకి ఇద్దరు స్టాఫ్ నర్సులొచ్చారు!

- **శాయంపేటలో ఇకపై 24గంటల వైద్య సేవలు**
- **'నమస్తే' కథనాలకు స్పందన**

శాయంపేట, జూన్ 13 : శాయంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎట్టకేలకు ఇద్దరు స్టాఫ్ నర్సులొచ్చారు. దీంతో ఇక నుంచి 24 గంటల వైద్యం అందనున్నది. వైద్య సిబ్బంది లేక సాయంత్రం వరకే వైద్య సేవలు అందుతున్నాయని ఇటీవల 'నమస్తే తెలంగాణ'లో రాత్రి వేళల్లో వైద్యం అందని తీరుపై ప్రత్యేక కథనాలు ప్రచురితమయ్యాయి. డీఎంహెచ్‌వో అప్పయ్య స్పందించి సిబ్బందిని నియమిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు సిద్దాపూర్ నుంచి ఇద్దరు స్టాఫ్ నర్సులను డిప్యుటేషన్‌పై ఇక్కడికి పంపించగా, వారు విధుల్లో చేరారు. పీహెచ్‌సీలో ఎన్‌సీడీతో పాటు రెగ్యులర్‌గా ఇద్దరు సిస్టర్లు ఉండగా, కొత్తగా ఇద్దరు సిస్టర్లు విధుల్లో చేరారని పీహెచ్‌సీ వైద్యాధికారి సాయి కృష్ణ శుక్రవారం తెలిపారు. మూడు షిఫ్టుల్లో 24 గంటలు వైద్యం అందుతుందన్నారు. గర్భిణులు డెలివరీకి వస్తే తీసుకుంటామని, పీహెచ్‌సీలో 6 గంటలు మాత్రమే చూస్తామని, పరిస్థితి వేరేలా ఉంటే పరకాల, సిటీలోని మెటర్నిటీ ఆస్పత్రికి పంపిస్తామన్నారు.

ఎస్కార్ట్ నుంచి తప్పించుకున్న నిందితుడి అరెస్ట్

కాజీపేట, జూన్ 13 : ఎస్కార్ట్ పోలీసుల కళ్లుగప్పి తప్పించుకున్న నిందితుడిని కాజీపేట పోలీసులు తిరిగి శుక్రవారం అరెస్ట్ చేశారు. కాజీపేట సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కడిపికొండకు చెందిన కట్కూరి సాయికుమార్ ఇటీవల పట్టణంలో ద్విచక్ర వాహనం దొంగతనం చేసి పోలీసులకు పట్టుబడ్డాడు. నిందితుడిని బుధవారం వైద్య పరీక్షలకు ఎంజీఎం దవాఖానకు పంపించగా, ఎస్కార్ట్ పోలీసుల కళ్లుగప్పి పారిపోయాడని చెప్పారు. నిందితుడు సాయి కుమార్‌ను కడిపికొండలోని అతడి ఇంటిలో అరెస్ట్ చేశామని సీఐ తెలిపారు.

కాజీపేట మీదుగా తిరుపతికి ప్రత్యేక రైళ్లు

కాజీపేట, జూన్ 13 : తిరుమల వెళ్లే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని కాజీపేట జంక్షన్ మీదుగా పది ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. జూలై 2 నుంచి 30వ తేదీ వరకు చర్లపల్లి-తిరుపతి మధ్య 07251 నంబర్‌తో ప్రతి బుధవారం, అలాగే 3 నుంచి 31 వరకు తిరుపతి-చర్లపల్లి మధ్య 07252 నంబర్‌తో ప్రతి గురువారం ఈ రైళ్లు బయలుదేరుతాయన్నారు. జనగామ, కాజీపేట జంక్షన్, వరంగల్, నెక్కొండ, మహబూబాబాద్, ఖమ్మం, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, వెంకటగిరి, శ్రీ కాళహస్తి, రేణిగుంట స్టేషన్లలో ఆగుతాయన్నారు. వీటిలో 1 ఏసీ, 2 ఏసీ, 3 ఏసీ, స్లీపర్, జనరల్ బోగీలుంటాయన్నారు. అలాగే తిరుపతి-కరీంనగర్-తిరుపతి స్టేషన్ల మధ్య వరంగల్ మీదుగా జూలైలో 8 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు అధికారులు తెలిపారు. జూలై 6 నుంచి 27 వరకు తిరుపతి-కరీంనగర్ మధ్య 02761తో ప్రతి ఆదివారం, జూలై 7 నుంచి 28 వరకు కరీంనగర్-తిరుపతి మధ్య 02762 నంబర్‌తో ప్రతి సోమవారం ఈ రైళ్లు బయలుదేరుతాయన్నారు. ఇవి రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, విజయవాడ, మధిర, ఖమ్మం, డోర్నకల్, మహబూబాబాద్, వరంగల్, జమ్మికుంట, పెద్దపల్లిలో ఆగుతాయని, ప్రయాణికులు వినియోగించుకోవాలని అధికారులు సూచించారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

సుబేదారి, జూన్ 13 : హనుమకొండ పోలీసుస్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు ఇన్‌స్పెక్టర్ శివకుమార్ శుక్రవారం కౌన్సెలింగ్ చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, భూ వివాదాల్లో తలదూర్చినా సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

పాత ఫర్నీచర్ కావలెను
★స్కూల్‌కు సంబంధించిన పాత ఫర్నీచర్ కావలెను. వెంటనే సంప్ర: శ్రీ భువనేశ్వరీ అప్పర్ ప్రైమరీ స్కూల్, సెల్: 8465877022.
NTW-337020

WATER PROOFING
★శ్రీ వెంకటేశ్వర వాటర్ ప్రూఫింగ్ వాటర్ లీకేజీ టెక్నిషియన్ నిర్ధారించి చేయబడును. ఓల్డ్ & న్యూ బిల్డింగ్ సొల్యూషన్స్- SS కన్స్ట్రక్షన్స్, Wgl.ప్రో, శ్రీకాంత్ 9014012652.
NTW-336940

WANTED
★హనుమకొండలో గల ప్రముఖ కార్ డెకార్స్ నందు పనిచేయుటకు కార్ ఎల్టిషన్స్, సూపర్‌వైజర్స్ (Female) మరియు కార్ వాషింగ్ చేయుటకు Male/Female వర్కర్స్ కావలెను. సెల్: 7995621165, 6303776310.
NTW-307

CHANGE OF NAME
★I **Madipelly srinivas** R/o:H.no:9-8-63 Yellambazar, Girmajipet, Warangal .Warangal dist. My Name changed from **Madipelly Srinivasulu** to **Madipelly Srinivas** for all purposes.
NTW-000

★I, **ADDIKILA MANASA** D/o **ADDIKILA SRINIVAS** (New Name) previously called as **VANGA MANASA** W/o **VANGA CHAITANYA KUMAR** (Old Name) and Residing at H.No.1-1-47/4, Chaitanyapuri Colony, Opp. NIT, Hanumakonda Dist-506004, TG.
NTW-000

★ఎలాంటి విద్యార్హత లేకున్నా ఫర్వాలేదు. మంచి వాక్చాతుర్యం కలిగినవారు మా సంస్థలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం ఉన్నవారికి ఇదే మా ఆహ్వానం. 7981217883.
NT-325336

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

విద్యుత్ శాఖకు కొత్త ఫోన్ నంబర్లు

హనుమకొండ, జూన్ 13 : హనుమకొండ సర్కిల్‌లోని విద్యుత్ అధికారుల ఫోన్ నంబర్లు మారినట్లు ఎస్ఈ మధుసూదన్‌రావు తెలిపారు. వినియోగదారులు, వ్యాపారులు, రైతులు కొత్త ఫోన్ నంబర్లలో సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.

పేరు	మారిన కొత్త నంబర్లు
ఎస్ఈ ఆపరేషన్ హనుమకొండ	8712484447
డీఈ టెక్నికల్, సీవో హనుమకొండ	8712484448
డీఈ ఆపరేషన్ హనుమకొండ రూరల్	8712484514
ఏడీఈ ఆపరేషన్ భీమదేవరపల్లి	8712484542
ఏఈ ఆపరేషన్ భీమదేవరపల్లి -1	8712484515
ఏఈ ఆపరేషన్ భీమదేవరపల్లి -2	8712484524
ఏఏఈ ఆపరేషన్ నారాయణగిరి	8712484540
ఏఈ ఆపరేషన్ ధర్మసాగర్	8712484548
ఏఈ ఆపరేషన్ పంథని	8712484560
ఏడీఈ ఆపరేషన్ హసన్‌పర్తి	8712484591
ఏఈ ఆపరేషన్ చింతగట్టు రూరల్	8712484572
ఏఈ డిస్ట్రిబ్యూషన్ చింతగట్టు	8712484580
ఏఈ ఆపరేషన్ హసన్‌పర్తి	8712484589
ఏడీఈ ఆపరేషన్ కమలాపూర్	8712484610
ఏఈ ఆపరేషన్ ఎల్కతుర్తి	8712484601
ఏఈ ఆపరేషన్ కమలాపూర్	8712484606
ఏడీఈ పరకాల	8712484645
ఏఈ ఆత్మకూరు	8712484618
ఏఈ ఆపరేషన్ దామెర	8712484624
ఏఈ పరకాల రూరల్	8712484647
ఏఈ పరకాల టౌన్	8712484648
డీఈ ఆపరేషన్ హనుమకొండ టౌన్	8712484690
ఏడీఈ హనుమకొండ	8712484759
ఏఈ డిస్ట్రిబ్యూషన్ నక్కలగుట్ట	8712484695
ఏఈ డిస్ట్రిబ్యూషన్ సుబేదారి	8712484703
ఏఈ ఆపరేషన్ మచిలీబజార్	8712484760
ఏఈ డిస్ట్రిబ్యూషన్ హనుమకొండ చౌరస్తా	8712484793
ఏడీఈ ఆపరేషన్ నయీంనగర్	8712484463
ఏఈ ఆపరేషన్ గోపాల్‌పూర్	8712484727
ఏఈ డిస్ట్రిబ్యూషన్ నయీంనగర్	8712484734
ఏఈ ఆపరేషన్ యాదవనగర్	8712484745
ఏడీఈ ఆపరేషన్ కాజీపేట	8712484758
ఏఈ ఆపరేషన్ కడిపికొండ	8712484715
ఏఈ డిస్ట్రిబ్యూషన్ నిట్	8712484720
ఏఈ ఆపరేషన్ వడ్డేపల్లి	8712484725
ఏఈ డిస్ట్రిబ్యూషన్ మడికొండ	8712484794
ఏఈ డిస్ట్రిబ్యూషన్ కాజీపేట	8712484717

ఐనవోలు : విద్యుత్ శాఖ అధికారుల ఫోన్ నంబర్లు మారాయని ఐనవోలు ఏఈ సురేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఐనవోలు సబ్ స్టేషన్ ఫోన్ నంబర్ 8712484558, ఏఈ ఐనవోలు 8712484554, సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్ 8712484556, లైన్ ఇన్‌స్పెక్టర్ 8712484557, కొండపర్తి సబ్‌స్టేషన్ ఫోన్ నంబర్ 8712484559 మారినట్లు ఆయన పేర్కొన్నారు.

రైల్లో నుంచి పడి ప్రయాణికుడి మృతి

కాజీపేట, జూన్ 13 : ప్రమాదవశాత్తు రైల్లో నుంచి ప్రయాణికుడు జారి పడి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన నష్కల్-కాజీపేట రైల్వే స్టేషన్ల మధ్య శుక్రవారం జరిగింది. జీఆర్పీ సీఐ నరేశ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మంగళగిరిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా విధులు నిర్వర్తించే సామంతపూడి శ్రవణ్ కుమార్ (36) విజయవాడకు వెళ్లేందుకు సికింద్రాబాద్‌లో హౌరాకు వెళ్తున్న ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్ ఎక్కాడు. నష్కల్- కాజీపేట మధ్య అతడు రైల్లో నుంచి జారి పడి మృతి చెందాడు. మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎం దవాఖాన మార్చురీలో భద్రపరిచినట్లు తెలిపారు. వివరాలకు 9247800433నంబర్‌లో సంప్రదించాలన్నారు.

వైద్యరంగంలో సర్జన్ల పాత్ర కీలకం

ప్రముఖ శస్త్రచికిత్స నిపుణుడు డాక్టర్ కూరపాటి రమేశ్

జాతీయ శస్త్రచికిత్స దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న డాక్టర్ కూరపాటి రమేశ్

హనుమకొండ చౌరస్తా, జూన్ 13 : జాతీయ శస్త్రచికిత్సల దినోత్సవం సందర్భంగా హనుమకొండలోని ఆశోకా కన్వెన్షన్ హాల్‌లో ప్రముఖ శస్త్రచికిత్స నిపుణుడు, ఏఎస్ఐ వరంగల్ బ్రాంచ్ సెక్రటరీ డాక్టర్ కూరపాటి రమేశ్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైద్యరంగంలో సర్జన్ల పాత్ర ఎంతో కీలకమన్నారు. టీఎస్ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ మోహనదాస్ మాట్లాడుతూ.. వరంగల్‌లో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడాన్ని అభినందించారు. స్టేట్ సెక్రటరీ డాక్టర్ ఉమాకాంత్‌గౌడ్ మాట్లాడుతూ.. సర్జన్లు మరింత మెరుగైన సేవలు అందించడానికి ప్రజలు సహకారం అందించాలని కోరారు. డాక్టర్లు శ్రీనివాస్‌గౌడ్, నాగేందర్, గోపీనాథ్, సుధాకర్, శారద పాల్గొన్నారు.

ఆధునిక వైద్యంలో ఫిజియోథెరపీ కీలకం

ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

మాట్లాడుతున్న నాయిని రాజేందర్‌రెడ్డి

హనుమకొండ, జూన్ 13 : ఆధునిక వైద్యంలో ఫిజియోథెరపీది కీలకపాత్ర అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో జరిగిన కాకతీయ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ.. నగరంలో అత్యాధునికంగా నిర్మించబోయే ఎంజీఎం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో ఫిజియోథెరపీ విభాగానికి ప్రాధాన్యం కల్పిస్తామని తెలిపారు. ఫిజియోథెరపీ విద్యార్థులు భవిష్యత్తులో ఉత్తమ సేవలందిస్తూ రాష్ట్ర ఆరోగ్య రంగాన్ని మరింత శక్తివంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఫిజియోథెరపిస్ట్స్ రాష్ట్ర అధ్యక్షుడు పెరుమాండ్ల రామకృష్ణ, డైరెక్టర్లు బీఎస్ రెడ్డి, శ్రవణ్ కుమార్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

దామెర, జూన్ 13 : మండలంలోని ఊరుగొండ, దామెర 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో నెలవారీ మరమ్మతుల దృష్ట్యా శనివారం విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఏఈ గుర్రం రమేశ్ శుక్రవారం తెలిపారు. ఉదయం 9 నుంచి 11గంటల వరకు సింగరాజుపల్లి, దామెర, ల్యాదెళ్ల, వెంకటాపురం, ఓగ్లాపూర్, దమ్మన్నపేట, తక్కళ్లపహాడ్, ముస్త్యాలపల్లి, ఊరుగొండ, పసరగొండ, పులుకుర్తి, దుర్గంపేట, సీతారాంపురం గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

హసన్‌పర్తి : చింతగట్టు, జయగిరి, నాగారం ముచ్చర్ల సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు ఉదయం 9 నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్న ఏడీఈ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు.

హనుమకొండ : హనుమకొండ టౌన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆపరేషన్స్ డీఈ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నక్కలగుట్ట సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 9 నుంచి 11గంటల వరకు అశోక్‌కాలనీ, పొచమ్మగుడి టెంపుల్, విద్యానగర్, గోకుల్‌నగర్, వాజ్‌పాయ్ కాలనీ, మచిలీ బజార్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 8 నుంచి 10గంటల వరకు బ్రాహ్మణవాడ, మచిలీబజార్, పింజర్ల, ప్రశాంతి ఆస్పత్రి, కమ్యూనిటీ హాల్ ఏరియా, కేయూసీ, పెద్దమ్మగడ్డ, వడ్డేపల్లి, ఆర్ఈసీ, మడికొండ, రాంపూర్, కడిపికొండ, సోమిడి, వెస్ట్‌సిటీ సబ్‌స్టేషన్ల పరిధిలో ఉదయం 9 నుంచి 11గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

హనుమకొండ, జూన్ 13 : ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సఖీ వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ హైమావతి తెలిపారు. హనుమకొండ సఖీ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న మహిళలు 181 హెల్ప్‌లైన్, చైల్డ్‌లైన్ 1098, 0870-2452112, 7382983088 నంబర్లకు కాల్‌చేసి సహాయం పొందొచ్చన్నారు. స్టాఫ్ శ్రీదేవి, పావని, అనూష, భారతి పాల్గొన్నారు.

ఆర్టీసీ చార్జీలు తగ్గించాలి

హనుమకొండ, జూన్ 13 : నిరుపేదలపై భారం మోపకుండా ఆర్టీసీ చార్జీలను వెంటనే తగ్గించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర